



# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

04 శుక్రవారం సెప్టెంబర్ 2026 పేజీలు: 3


## పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటిన ఎల్ఐసి బృందం

### ఎల్ఐసి 70వ, వారోత్సవాలు, మొక్కలు నాటే కార్యక్రమం



**కోదాడ - సెప్టెంబర్ 3 (సత్యనిష్ఠ)** కోదాడ పట్టణం లోని స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణం లో భారత ప్రభుత్వ రంగ సంస్థ ఎల్ఐసి 70వ ఇన్సూరెన్స్ వారోత్సవాలను పురస్క రించుకుని గురువారం నాటిన విత్తనం - రేపటి వృక్షం నినాదంతో విరివిగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమా నికి ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ ఎం. రమేష్ రెడ్డి, మండల విద్యా శాఖాధికారి ఎండీ సలీమ్ షరీఫ్ ముఖ్య అతిథులు గా హాజరై పాఠశాల ఆవరణ లో మొక్కలను నాటారు. ?ఈ సందర్భంగా ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ ఎం. రమేష్ రెడ్డి మాట్లాడు తూ ఎల్ఐసి ఆవిర్భావ వారోత్సవా లలో భాగంగా సామాజిక బాధ్యత గా పర్యావరణ పరిరక్షణ కు తమ వంతు కృషి చేస్తున్నా మని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించా లని పిలుపు నిచ్చారు. ?ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ హెడ్‌మాస్టర్ డి. మార్కండేయ, కిచెన్ గార్డెన్ నిర్వాహకులు బడుగుల సైదులు, బి వీరారెడ్డి ఎల్ఐసి కార్యాలయ అధికారులు, డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, హయ్యర్ గ్రేడ్ అసిస్టెంట్లు, ఏజెంట్లు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మహిళల భద్రత మనందరి బాధ్యత



- **చింతూర్ సి ఐ గోపాల కృష్ణ**

**విఆర్ పురం-సత్య నిష్ఠ**

పోలవరం జిల్లా మహిళల భద్రత మనందరి బాధ్యత అని చింతూరు సిఐ గోపాలకృష్ణ పేర్కొన్నారు. తుమ్మల గ్రామం లో గురువారం మహిళల భద్రతపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.

మహిళలకు జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, మొబైల్లో వచ్చే మెసేజ్ మోసాల పట్ల, అప్రమత్తంగా ఉండాలని ఎయస్‌పి పేర్కొన్నారు. పోలీసువున్నతాధికారులైన జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, ఏ ఎస్ పి బోర్డు హేమంత్ ఆదేశాల మేరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ గ్రామాన పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొబైల్ వాడకం పెరిగిన కొద్ది మోసాలు పెరుగుతున్నాయని మహిళలు, యువత అప్రమత్తంగా ఉండాలని కోరారు.మహిళలను, విద్యార్థినులను ఎవరైనా ఈవ్ టీజింగ్ చేస్తే 112 నెంబర్ కు కాల్ చేయాలన్నారు. మహిళల భద్రత గూర్చి మాట్లాడుతూ కొంతమంది మోసగాళ్లు మొబైల్ ద్వారా మహిళలను ట్రాప్ చేసి మోసగిస్తారని మొబైల్ తో అప్రమత్తంగా ఉండాలని అలాంటివారు ఎవరైనా మహిళలను అల్లరి పెడితే తమ దృష్టికి తేవాలన్నారు. విద్యార్థినులు శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. .మొబైల్ వాడకం పెరుగడం వల్ల మోసాలు కూడా అంతే స్థాయి లో పెరుగు తున్నాయన్నారు.మొబైల్ లో డిజిటల్ అరెస్ట్ చేశామని మొబైల్ వాడకం దారులకు అక్రమ కాల్స్ వస్తుంటాయని, అలాంటి అరెస్టులు ఏమి ఉండవని, ఆ విధమైన కాల్స్ వస్తే వెంటనే తమకు తెలపాలని కోరారు. అలాగే యువతను ఉద్దేశించి చెడు వ్యసనాలపై అవగాహన కల్పించారు. బహిరంగంగా మద్యం సేవించడం కూడా నేరమేనన్నారు. డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా పెంచి బహిరంగంగా మద్యం సేవించే వారిని కనుగొని కేసులు పెడతామని, వదిలిపెట్టేది లేదని, అలాగే అతివేగంగా వాహనాలు నడపటం, లైసెన్సు లేకుండా వాహనాలు నడపటం, ద్విచక్ర వాహనంపై ముగ్గురు నలుగురు కూర్చోని ప్రయాణించటం నేరం అన్నారు. వాహన యజమానులు తమ మైనర్ బాల బాలికలకు వాహనాలు నడపటానికి ఇవ్వకూడదని, అలా ఇవ్వడం నేరమని మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు పెడతామని పేర్కొన్నారు .గంజాయి సేవించడం, అక్రమ రవాణా చేయటం, అక్రమ రవాణా చేసే వారికి సహకరించటం నేరమేనని, జైలు జీవితం గడపాల్సి వస్తుందని, గంజాయి వ్యాపారం ద్వారా సంపాదించిన ఆస్తులు ఎవరికన్నా ఉంటే ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని పేర్కొన్నారు.. అపరిచిత వ్యక్తులు, అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు తమ గ్రామాలకు వస్తే తమకు సమాచారం అందించాలని కోరారు.అలాగే రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని యువత, ప్రజలతో సీఐ గోపాల కృష్ణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ముందస్తు కృష్ణాష్టమి, వేడుకలు

- **శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ కల్చరల్ ప్రోగ్రామ్స్ అదుర్స్**



**కోదాడ - సెప్టెంబర్ 3 (సత్యనిష్ఠ)** కోదాడ నియోజక వర్గ పరిధి లోని, నడిగూడెం మండల కేంద్రంలో గల, శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో గురువారం నిర్వహించిన ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు సూపర్లను అందరిని ఆకట్టు కున్నాయి చిన్నారులు చిన్ని కృష్ణుడు, గోపికమ్మ వేషధారణలో సందడి చేశారు .చిన్నారులు ఉట్టి కొట్టారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన ప్రదర్శన ఆకట్టు కుంది విద్యార్థులు మన సంస్కృతి సాంప్రదాయాలు పండుగలు, మన భారత దేశం సంస్కృతి, ఆచార్య వ్యవహారా లను తెలుసుకొని పరిరక్షించాలని పాఠశాల కరస్పాండెంట్ బుస్సా మహేష్, ప్రిన్సిపల్ బుస్సా సులోచన అన్నారు, ఈ సందర్భంగా ప్రత్యేక వేష ధారణలో వచ్చిన విద్యార్థుల కు బహుమతులు అంద జేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయు లు రాంబాబు, సిరాజ్ ,జ్యోతి మల్లిక, రజియా, భవాని, లక్ష్మీ , నాగమణి, స్వప్న, ఉమా, వీర కుమారి, విజయ పాల్గొన్నారు.

## 1000, రోజుల పాలన, బైక్ ర్యాలీ సంబరాలలో కాంగ్రెస్ శ్రేణులు



**కోదాడ - సెప్టెంబర్ 3 (సత్యనిష్ఠ)** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భం గా సూర్యాపేట జిల్లా గ్రంథా లయ చైర్మన్ వంగవీటి రామా రావు, కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకట రత్నం బాబు, వైస్ చైర్మన్ దేవరం మల్లేశ్వరి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వంటి పులి వెంకటేష్, కోదాడ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పట్టణ కమిటీ నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన నాటి నుండి నేటి వరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అర్హులకు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. నియోజకవర్గం లోని కోదాడ పట్టణం తో పాటు నడిగూడెం లో మండల పార్టీ అధ్యక్షుడు మొక్క బిక్షపతి నాయకత్వం వహించారు, మునగాలలో కాసర్ల కోటయ్య, మోతే కీసర సంతోష్ రెడ్డి, అనంతగిరి ముసుకు శ్రీనివాస్ రెడ్డి, చిలుకూరు వెంకటేశ్వర్లు, కోదాడ మండల కమిటీ ర్యాలీలు నిర్వ హించారు. అనంతరం సంబరాలు జరుపుకొన్నారు.

## బహిరంగ సభకు తరలి వెళ్లిన బిఆర్ఎస్




సత్య నిష్ఠ ఆర్ సి హుజుర్నగర్ గరిడేపల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల ప్రజవ్యతిరేక పాలనకు నిరసనగా బి ఆర్ స్ పార్టీ మిర్యాలగూడ లో తల పెట్టిన భారీ బహిరంగ సభకు మండలం లోని పొనుగోడు గ్రామం నుండి నాయకులు భారీ గా తరలి వెళ్లారు ఈ సందర్బంగా పలువురు నాయకులు మాట్లడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపురిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చింది అని అన్నారు వెయ్యి రోజుల్లో సామాన్య ప్రజలకు ఏమి చెయ్యక పొగ ఏదో చేశామని సంకలు గుద్దు కుంట ర్యాలీలు చేస్తూ పండగ చేసుకోవడం బాధాకరం అని దుయ్య బట్టరు హామీలు అమలు చెయ్యక పొగ సామాన్య జనం పై అనేక రకాల ఆర్థిక భారం వేసుకుంటా ప్రభుత్వం న్ని నెట్టుకోస్తున్నారని అన్నారు ఒక వైపు జనాలు ఆర్థిక భారం రైతంగా సమస్యలతో శతమాతం అవుతుంటే పార్టీలో ఉన్న మంత్రులు ఎమ్మెల్యే లు వాటాల కాడ కొట్టుకు చస్తున్నారు అని హేళన చేసారు ఇక నైనా ప్రభుత్వం వేంటనే ప్రజా సమస్య ల పై దృష్టి పెట్టి వాటి పరిష్కారం కోసం మార్గాలు వెతికలని కోరారు లేని పక్షం లో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమం లో నాయకులు రామ్ సైదులు కర్ణాకర్ మధు ఎంపీటీసీ వెంకట రమణ నరహరి సైదులు తో పాటు పలువురు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర కార్యాలయం, నల్గొండ జిల్లా అధ్యక్షుల ఇంటిపై దాడులను ఖండిస్తూ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**సత్య నిష్ఠం హుజూర్‌నగర్ ఆర్ సి**

నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుల నివాసంపై జరిగిన దాడులను నిరసిస్తూ బిజెపి హుజూర్‌నగర్ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్:ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ ను దహనం చేసారు ఈ సందర్బంగా ఆయన మాట్లడుతూ ప్రజాస్వామ్యంలో రాజకీయ ప్రత్యర్థులపై భౌతిక దాడులకు పాల్పడటం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంపై, నల్గొండ జిల్లా అధ్యక్షుల ఇంటిపై జరిగిన దాడులు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి, అధికార పార్టీ అహంకారానికి నిదర్శనమని తీవ్రంగా అన్నారు ప్రతిపక్ష పార్టీల గొంతు నొక్కాలని చూస్తే తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోరని, బిజెపి కార్యకర్తలపై దాడులు చేస్తే ప్రతి కార్యకర్త మరింత రెట్టించిన ఉత్సాహంతో ప్రజాక్షేత్రంలో పోరాడుతారని అన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని బీజేపీ నాయకులు, కార్యకర్తలను భయపెట్టాలని చూస్తే అది కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని, అధికారం శాశ్వతం కాదు...ప్రజల తీర్పే అంతిమం



అన్నారు .రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాల్సిన ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలను ప్రోత్సహించడం సిగ్గుచేటని, దాడులకు పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజకీయ హింసకు స్వస్తి పలికి, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఉందని అన్నారు. బిజెపి కార్యాలయాలు నాయకుల ఇళ్లపై దాడులు జరుగుతున్న ప్రభుత్వం నిందితులపై కఠిన చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుందని కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి దాడులకు పాల్పడిన వారిని వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోరూరల్ మండల అధ్యక్షులు మాడుగుల లక్ష్మీనారాయణ, మఠంపల్లి మండల అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకట శివ, ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు జనిగల శ్రీనివాస్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శులు గుండా గోపి, రాళ్లబండి రామారావు, దళిత మోర్చా నాయకులు మేళ్లచెరువు లక్ష్మణ్, పట్టణ ఉపాధ్యక్షుడు పైడిమర్రి విజయ్, కొప్పెర సాయిరాం, యువమోర్చా అధ్యక్షుడు సతి బల్వంత్ సింగ్, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రంగానాయక్, సైదా నాయక్ మరియు మహిళా మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గుండు లింగరాజు మృతి బాధాకరం

### సిపిఎం పార్టీ మిర్యాలగూడ మాజీ శాసన సభ సభ్యులు జులకంటి




సత్య నిష్ఠ ఆర్ సి హుజుర్నగర్ గరిడేపల్లి

గుండు లింగ రాజు యాదవ్ (40)ఆకస్మిక మృతి బాధాకరం అని మిర్యాలగూడ మాజీ శాసనా సభ్యులు జులకంటి రంగా రెడ్డి అన్నారు గురువారం లింగ రాజు యాదవ్ గుండె పోటు తో మృతి చెండటం తో ఆయన వారి కూటింబాన్ని పరామర్శించి అనంతరం ఆయన మాట్లడుతూ చిన్న వయసులో అకాల మరణం చెండటం ఆయన్ని కలిసివేసింది అని అన్నారు అనంతరం ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించరు ఈ కార్యక్రమం లో పార్టీ మండల కార్యదర్శి యాకుబ్ తుమ్మల సైదులు దోసపాటి బిక్సమ్ దోసపాటి సుధాకర్ శ్రీకాంత్ గోపయ్య అంజయ్య పెద్ద నర్సయ్య మాజీ సర్పంచ్ దేవదానం తదితరులు పాల్గొన్నారు

# కార్మికుల మనసు గెలిచిన కామళ్ళ నవీన్

### ఎం.శ్రీనివాస్ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**సత్య నిష్ఠ ఆర్ సి హుజుర్నగర్ గరిడేపల్లి**

కార్మికులను ఐక్యం చేసి కార్మిక సమస్యలపై పోరాటాలు నిర్వహించి, వారి సమస్యల పరిష్కరించి, వాళ్లలో మమేకమవుతూ వారి మనసులను గెలవడం గొప్ప విషయం అని అలాంటి వారు చాలా అరుదుగా ఉంటారని ఐఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ అన్నారు ఐఎఫ్ టి యు నాయకులు కామల్ల నవీన్ సంతాప సభలో వటలిదండలో నిర్వహించారు ఈ సందర్బంగా ఆయన మాట్లడుతూ కామ్రేడ్ కామళ్ళ నవీన్ 3 దశాబ్దాల విప్లవ ఉద్యమంలో అవిశ్రాంతంగా తన కృషిని కొనసాగిస్తూ భౌతికంగా మన మధ్య లేకపోవడం బాధాకరమని ఆయన అందించిన స్ఫూర్తిని, కృషిని,ప్రజల అభివృద్ధి కోసం చేసిన త్యాగాన్ని మరవకుండా ప్రజా ఉద్యమాలు నిర్మాణం చేయాల్సిన బాధ్యత విప్లవ ట్రేడ్ కార్యకర్తలపై ఉందని అన్నారు. వెలిదండ గ్రామ చరిత్ర అందించిన ప్రేరణతో నవీన్ పూర్తి కాలపు కార్యకర్తగా తను ఈ ప్రాంత కార్మికులలో ప్రజలలో, మహిళల్లో యువకులలో ప్రత్యేక గుర్తింపును పొందాడని అన్నారు. ముఖ్యంగా కార్మికుల హక్కుల కోసం కార్మిక సంఘాలను ఏర్పాటు




చేసి నిబద్ధతతో పనిచేయడం కొనియాడ తగిందని అన్నారు. గడ్డిపల్లి కేంద్రంగా తన ట్రేడ్ యూనియన్ మూమెంట్‌ను ప్రారంభించి అనేక ప్రాంతాలకు విస్తరింప చేసాడన్నారు. నవీన్ ఆశయాలు కొనసాగించడం అంటే నేడు పాలక ప్రభుత్వాలు ప్రజల పట్ల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై బలమైన పోరాటాలు నిర్మించడమేనని అన్నారు. కనీసం స్వేచ్ఛగా తమ భావాజాలాన్ని ప్రకటించడానికి వీల్లేదు అన్నట్టు మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఇది రాజ్యాంగానికి విరుద్ధమని దీనిపైన ప్రజలు ఆలోచన చేయాలని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కంటే కార్పొరేట్ల ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారని ఇది దేశ ప్రజలు అర్థం చేసుకుంటున్నారని తెలియజేశారు. రేపటి తరం కోసం నేటితరం సంఘటితమైన పోరాటాలు నిర్మించాలని కోరారు అనంతరం ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించరు ఈ ఈ కార్యక్రమానికి ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య సభ అధ్యక్షత వహించగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్ తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి నాగయ్య, ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు పోటు లక్ష్మయ్య, అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉదయగిరి, పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు, పార్టీ గ్రామ కార్యదర్శి మేకల కనకారావు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కందుల వెంకటేశ్వర్లు, ప్రజానాట్యమండలి నాయకులు బాదే నరసయ్య, కళాకారుడు జానయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి వి. నరసింహారావు ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు కామళ్ళ శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు,కమిటీ సభ్యులు కుమార్, నరసింహారావు,దుర్గాప్రసాద్, పిఓడబ్ల్యు జిల్లా కమిటీ సభ్యురాలు సైదమ్మ,హుస్సేన్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కునుకుంట్ల సైదులు బొడ్డు శంకర్ పివైఎల్ జిల్లా కమిటీ సభ్యులు పోలెబోయిన కిరణ్ పోలేబోయిన కిరణ్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు పుల్లూరీ సింహాద్రి, గండు నగేష్, అంజయ్య, దేవ మాణిక్యం, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ధరల దరువుతో సామాన్యుడి బతుకు భారమవుతోంది

- **బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి**
- **సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**




**కోదాడ – సెప్టెంబర్ 3 (సత్యనిష్ఠ):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుస రిస్తున్న విధానాల వల్ల దేశం లో సామాన్య ప్రజల జీవనం రోజు రోజు కూ భారంగా మారు తోందని సీపీఎం రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నా ప్రజల ఆదాయాలు మాత్రం పెరగడం లేదని, ఫలితంగా పేద, మధ్య తరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందు లను ఎదుర్కొంటు న్నాయని తెలిపారు. ప్రజా సమస్యల పై క్షేత్ర స్థాయిలో పోరాటాల ను ఉధృతం చేయాలని పార్టీ శ్రేణుల కు పిలుపు నిచ్చారు. గురువారం కోదాడ పట్టణం లోని వర్తక సంఘం భవన్‌లో సీపీఎం కోదాడ నియోజక వర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశా నికి ముఖ్య అతిథి గా హాజరైన జూలకంటి రంగారెడ్డి మాట్లాడు తూ బియ్యం, పప్పులు, కూర గాయలు, వంట నూనె, పాలు తదితర నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం తో కుటుంబ బడ్జెట్లు తారు మారవు తున్నాయని అన్నారు. వచ్చే ఆదాయం లో ఎక్కువ భాగం ఆహారం, ఇతర నిత్యావసరాల కే ఖర్చు చేయాల్సి రావడం తో పిల్లల చదువులు, వైద్యం, పోష కాహారం వంటి అవసరాల ను కూడా పేద కుటుంబాలు పక్కన పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడు తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల తో రవాణా ఖర్చులు పెరుగు తున్నాయని, రవాణా వ్యయం పెరగడం ద్వారా ప్రతి వస్తువు, ధరపై దాని ప్రభావం పడు తోందని అన్నారు. కూలీలు, వ్యవ సాయ కార్మికులు, రైతులు, చిరు ద్యోగుల ఆదాయాలు స్థిరంగా ఉండగా ఖర్చులు మాత్రం నిరంతరం పెరుగు తున్నాయని తెలిపారు. ప్రజల కొను గోలు శక్తిని పెంచే చర్యలు చేపట్టాల్సిన కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల కు అను కూల మైన విధానాల ను అమలు చేస్తోందని జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. నిత్యా వసర ధరల ను అదుపు లోకి తీసుకు రావడం తో పాటు రైతులు, కార్మికులు, వ్యవ సాయ కార్మికులు, పేద, మధ్య తరగతి ప్రజల కు ఉప శమనం కలి గించే చర్యలు చేపట్టాల ని డిమాండ్ చేశారు. ధరల పెరుగు దల, నిరుద్యోగం, ఉపాధి కొరత, ప్రజల పై పెరుగు తున్న ఆర్థిక భారాల పై గ్రామ స్థాయి నుంచి ఉద్య మాలను నిర్మించాల ని పార్టీ కార్యకర్తల కు సూచించారు. ప్రజా సమస్యల ను నిరంతరం గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రజల ను సమీకరించి పోరాటాలు నిర్వహించి నప్పుడే ప్రజల కు అండగా నిలిచే ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిని బలోపేతం చేయ గల మని అన్నారు.

**ఇండియా కిసాన్ సభ మహాసభ విజయవంతానికి రైతాంగాన్ని సమీకరించాలి**

నవంబర్ 15 నుంచి 18 వరకు నల్గొండ జిల్లా కేంద్రం లో నిర్వహించ నున్న అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభ లను విజయ వంతం చేయాలని జూలకంటి రంగారెడ్డి పిలుపు నిచ్చారు. రైతాంగ సమస్య లపై దేశ వ్యాప్తంగా పోరాటాల ను మరింత బలో పేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మహాసభ ల ప్రాధాన్యత ను ప్రజల కు వివ రించేందుకు సీపీఎం, ప్రజా సంఘాల నాయకులు, కార్య కర్తలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లాలని సూచించారు. మహా సభల విజయ వంతానికి ప్రజల నుంచి నిధులు సమీకరించా లని కోరారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం రైతాంగానికి అను కూలంగా కాకుండా కార్పొరేట్ ప్రయోజనా లకు పెద్దపీట వేస్తోందని విమర్శించారు.

ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా రైతుల ను విస్తృతంగా సమీకరించి నల్గొండ లో జరిగే మహా సభల ను విజయ వంతం చేయాలని అన్నారు. నవంబర్ 15న జరిగే భారీ బహిరంగ సభకు లక్షలాది మంది రైతాంగం తరలి రావాలని, ప్రతి ఇంటి నుంచి ఒకరు సభ కు హాజరయ్యేలా గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించా లని పిలుపు నిచ్చారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు అధ్యక్షత న జరిగిన సమావేశం లో సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మేదర మెట్ల వెంకటేశ్వర రావు, సూర్యాపేట జిల్లా రైతు సంఘం నాయకులు బుర్రి శ్రీ రాములు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మిట్ట గనుపుల ముత్యాలు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, జె. నరసింహారావు, బెల్లంకొండ సత్య నారాయణ, షేక్ సైదా, బచ్చలకూరి స్వరాజ్యం, పల్లె వెంకటరెడ్డి, వట్టెపు సైదులు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకట్ నారాయణ, రాపోలు సూర్యనారాయణ, నాగటి రాములు, అలసగాని బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధ్రువీకరణ పత్రాలు చూసి ఓటర్ జాబితాలో నమోదు చేయాలి

- **జిల్లా కలెక్టర్ తేజస్**



**సూర్యాపేట (సత్యనిష్ఠ స్టేట్ బ్యూరో గౌస్)**

ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న వారిలో సరైన ధ్రువీకరణ పత్రాలు సమర్పించిన వారి పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని రాజీవ్ నగర్ చౌరస్తా (బర్ల పెంట బజార్) నందు 7,22,23 వార్డులకు సంబంధించి ఏర్పాటు చేసిన సమగ్ర ఓటర్ సవరణ ప్రక్రియ(సార్) సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ఎన్యుమరేషన్‌లో మ్యాపింగ్‌కాని ఓటర్లతోపాటు వివరాలు తప్పుగా ఉన్న ఓటర్లకు సక్రమంగా నోటీసులు అందుతున్నాయా? లేదా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నోటీసులు అందుకున్న వారు సరైన ధ్రువీకరణ పత్రాలు సమర్పించినప్పుడే వారిని ఓటర్ లిస్టులో చేర్చాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సాయి గౌడ్, , బి ఎల్ వో లు, జి పి ఓ విజయ్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హంతకుడిని కఠినంగా శిక్షించాలి




**విఆర్ పురం–సత్య నిష్ఠ :** పోలవరం జిల్లా హైదరాబాదు లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్నటు వంటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలా నికి చెందిన చౌటుగూడెం గ్రామస్తురాలు ఉకె శిరీష అను ఆదివాసి బిడ్డ అత్యాచారానికి గురై హత్య చేయబడిన పాసవిక ఘటనను తీవ్రంగా ఖండిస్తూ ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని ప్రభుత్వం వెంటనే నిందితుడిని కఠినంగా శిక్షించాలని మృతురాలి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని తెలంగాణ ప్రభుత్వం 50 లక్షల ఎక్స్ దేశీయ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ రేకపల్లిలో వివిధ ఆదివాసీ సంఘాలు మరియు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు రాజకీయ పార్టీల నాయకులు విద్యార్థిని విద్యార్థులు మండల ప్రజానీకం ప్రదర్శన చేసి కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలిపారు

# కల్మల చెర్వు నాలెడ్జ్ స్కూల్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**సత్య నిష్ట ఆర్ సి హుజుర్నగర్ గరిడేపల్లి** మండల పరిధిలోని కల్మల చెర్వు లో గల నాలెడ్జ్ స్కూల్‌లో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా, నిర్వహించారు. పాఠశాల ఆవరణలో జరి గిన ఈ వేడుకల్లో విద్యార్థినీ విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధాదేవి, గోపికల వేషధారణల తో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిన్నారు లు వేసిన వేషధారణలు,పలువురిని అల రింప చేసాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బొల్లగాని నారాయణమ్మ మాట్లా డుతూ... “శ్రీకృష్ణ భగవానుని జీవితం మానవాళికి ఎన్నో గొప్ప మార్గదర్శక సూత్రాలను అందిస్తుంది. ధర్మాన్ని రక్షించ డం, ప్రతికూల పరిస్థితుల్లో కూడా ధైర్యంతో బాధ్యతలను నెరవేర్చడం మరియు అందరి పట్ల ప్రేమ, దయ కలిగి ఉండటాన్ని శ్రీకృ ష్ణుడి జీవిత పాఠాలు మనకు నేర్పుతాయి. నేటి తరం విద్యార్థులు చదువుతో పాటు మన సంస్కృతి, సాంప్రదా యాలు మరియు ఆధ్యాత్మిక విలువలను అలవర్చుకోవాలి” అని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు, భక్తి నృత్యాలు ప్రత్యేక సందడిని నింపాయి. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే (ఉట్లోత్సవం) కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నా రు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,స్వాతి, కళ్యాణి, సంధ్య, అనూష విద్యార్థులు, సిబ్బంది నాగయ్య , మట్టమ్మ మరియు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బీసీ మంత్రి కొండ సురేఖ భర్తరఫ్ దుర్మార్గం

- బీసీల పట్ల కుట్ర పూరితంగా వ్యవహరించడం సరికాదు
- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్

హైదరాబాద్-- సెప్టెంబర్ 3 (సత్య నిష్ఠ )
బీసీ మంత్రి అయిన కొండ సురేఖను భర్తరఫ్ చేయడం చాలా అన్యాయమని బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం



నిరంకుశంగా వ్యవహరించడం అతిపెద్ద తప్పిదమని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ వెనుక ముందు ఏమీ ఆలోచించకుండా బీసీ మహిళ మంత్రిని మెడబెట్టి గెంటివేయడం చాలా అవమానకరమన్నారు.కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అన్నారు. యావత్ బీసీ లను అవమానించినట్లేనని అన్నారు.

## 12వ డివిజన్లో బోనాల పండుగ ఘనంగా నిర్వహించాలి

- గుడి పరిసరాల్లో చెత్తాచెదారం లేకుండా చూడాలి
- ఈ విషయంలో మున్సిపల్ అధికారులు చొరవ తీసుకోవాలి
- టీవీ యు వి జిల్లా అధ్యక్షులు కిన్నెర శ్రీనివాస్




నల్లగొండ-సెప్టెంబర్ 2 (సత్య నిష్ఠ): నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12 డివిజన్లో బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని టీవీ జిల్లా అధ్యక్షులు కిందన శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక 12వ డివిజన్లో పాతబస్తీ శ్రీ రేణుక ఎల్లమ్మ వారి బోనాల కార్యక్రమాలు ఉన్నాయి. కావున గుడి పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ కార్మికులతో చెత్తాచెదారం లేకుండా మున్సిపల్ శాఖ వారు చర్యలు తీసుకోగలరు. అలాగే 12వ డివిజన్లో దోమల బెడద లేకుండా ఫాగింగ్ చేయవలెను వర్షాకాలం కావున నీటి గుంతలు లేకుండా చూడాలన్నారు. దోమల మందు పిచికారి చేయవలెను అలాగే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా మున్సిపల్ శాఖ వారు చర్యలు తీసుకోవాలని అన్నారు.

## చర్చి కాంపౌండ్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం




సూర్యాపేట- సెప్టెంబర్ 3 (సత్య నిష్ఠ )
సూర్యాపేట జిల్లా కేంద్రం చర్చి కాంపౌండ్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం లో భాగంగా గురువారం పౌష్టికాహార దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 35వ, వార్డు కౌన్సిలర్ జ్యోతి శ్రీవిద్య కరుణాకర్ గారు హాజరై మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు అంగన్వాడీ కేంద్రంలో అందించే పోస్టాహారాన్ని తీసుకోవాలని తల్లిదండ్రులకు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎల్ఎంసి కమిటీ సభ్యులు జాస్మిన్, గర్భిణీ స్త్రీ మమత, బాబు తల్లి ఫర్హానా, ప్రీ స్కూల్ తల్లి రహిమా బేగం,అంగన్వాడీ టీచర్ యాతాకుల రుద్రమదేవి, ఆయా ధనమ్మ, ఆశ వర్కర్ ధనమ్మ ,గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ప్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రులు , ప్రీ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు జిల్లా స్థాయి సివిల్ సర్వీస్ ఎంపికలు



నల్లగొండ-సెప్టెంబర్ 3( సత్య నిష్ఠ)
మేకల అభినవ్ అవుట్డోర్ స్టేడియంలో గురువారం ప్రభుత్వ ఉద్యోగులకు జిల్లాస్థాయి సివిల్ సర్వీసెస్ ఎంపికలు నిర్వహించడమైనది. 19 క్రీడ విభాగాలలో 60 మంది మహిళలు 80 మంది పురుషులు వివిధ క్రీడా విభాగాలలో పాల్గొన్నారు. ఈ క్రీడాకారులు రాష్ట్రస్థాయి క్రీడా ఎంపిక కాబడినారు.ఈ కార్యక్రమములో వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు మరియు కోచ్లు పాల్గొన్నారు.

## ఫుట్బాల్ కోచ్ లకు సన్మానం

జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండారు ప్రసాద్, గిరిబాబు



నల్లగొండ-సెప్టెంబర్ 3 (సత్య నిష్ఠ )
ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఫుట్బాల్ క్రీడాకారుల అభివృద్ధికి గత కొన్ని సంవత్సరాలుగా నిరంతరం కోచింగ్ ఇస్తూ క్రీడాభివృద్ధికి సహకరిస్తున్న మద్ది కరుణాకర్, ప్రశాంత్ కుమార్,లను ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ పక్షాన అధ్యక్షులు బండారు ప్రసాద్,ప్రధాన కార్యదర్శి బొమ్మ పాల గిరిబాబులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ప్రతి గ్రామాన, ప్రతి పాఠశాలలో ఫుట్బాల్ క్రీడాకారులు తయారయ్యే విధంగా వ్యాయామ ఉపాధ్యాయులకు, కోచ్లకు అసోసియేషన్ సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు.

## ఏఎన్ఎంల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్

నల్లగొండ-సెప్టెంబర్ 3( సత్య నిష్ఠ): వైద్య ఆరోగ్యశాఖలో ప్రజారోగ్య పరిరక్షణ కోసం క్షేత్రస్థాయిలో నిరంతరం శ్రమిస్తున్న ఏఎన్ఎంల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు పులికంటి భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి (DM&HO) గారికి యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పులికంటి భాస్కర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు: పని ఒత్తిడి తగ్గించాలి: వైద్య ఆరోగ్యశాఖలో రెగ్యులర్, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతుల్లో పనిచేస్తున్న ఏఎన్ఎంలపై అధిక లక్ష్యాలను నిర్దేశిస్తూ తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు. ఒకే సమయంలో అటు ఆఫ్లైన్, ఇటు ఆన్లైన్ నమోదు చేయాలని ఆదేశిస్తుండటంతో వారు తీవ్ర మానసిక ఆందోళనకు, అనారోగ్యానికి గురవుతున్నారు. తక్షణమే ఈ అదనపు పని ఒత్తిడిని తగ్గించాలి. పెండింగ్ ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లు మంజూరు చేయాలి: ఎల్.హెచ్.వి ట్రైనింగ్ పూర్తికాలే దనే సాకుతో రెగ్యులర్ ఏఎన్ఎంలకు 12, 18 సంవత్సరాల స్పెషల్ ప్రమోషనల్ పోస్ట్ ఇంక్రిమెంట్లను నిలిపివేయడం అన్యాయం. గతంలో మాదిరిగా ప్రభుత్వ ఖర్చుతోనే ఎల్.హెచ్.వి



ట్రైనింగ్ ఇవ్వాలని, శిక్షణ పూర్తయ్యేలోపు పెండింగ్లో ఉన్న ఇంక్రిమెంట్లను విడుదల చేసి, అర్హులైన ఏఎన్ఎంలకు సూపర్వైజర్ ప్రమోషన్లు కల్పించాలి. ఖాళీల భర్తీ -- ఉద్యోగ భద్రత: గత మూడేళ్లుగా పెండింగ్లో ఉన్న 1931 ఏపీహెచ్సీ (స్త్రీలు) ఫిమేల్ పోస్టులతో పాటు శాఖలోని అన్ని ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. అలాగే మిగిలిపోయిన కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఏఎన్ఎంలందరికీ వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రతతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి. ఆభా లింకింగ్ రద్దు చేయాలి: ప్రతి చిన్న పనికీ ఆభా (ఆధార్) లింకింగ్ తప్పనిసరి చేయడం వల్ల క్షేత్రస్థాయిలో అనేక సాంకేతిక సమస్యలు వస్తున్నాయి, ఈ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, వారి సమస్యలను కూలంకషంగా చర్చించి పరిష్కార నివేదికను ప్రభుత్వానికి పంపాలని వారు జిల్లా వైద్యాధికారిని కోరారు.